రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు

ఎఖీన్‌పూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

- సన్న వడ్లకు కొర్రీలు లేకుండా క్వింటాల్‌కు రూ. 500 చొప్పున బోనస్ ఇవ్వాలి
- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- కోరుట్ల మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కోరుట్ల/కోరుట్ల రూరల్, అక్టోబర్ 22: రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అధికారులు, నిర్వాహకులకు సూచించారు. కోరుట్ల మండలం నాగులపేట, సంగెం, వెంకటాపూర్, మోహన్‌రావుపేట, చిన్న మెట్‌పల్లి, మాదాపూర్, పైడిమడుగు, జోగిన్‌పల్లి, కల్లూరు, ధర్మారం, అయిలాపూర్ గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో రైతులందరికీ రుణమాఫీ కాలేదని, రైతు భరోసా ఊసేలేదన్నారు. కష్టకాలంలో ఉన్న రైతులకు అధికారులు అండగా నిలువాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా వరి ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ చేయించాలన్నారు. కేంద్రాలకు తీసుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు పడేలా అధికారులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. సన్న వడ్లకు ఎలాంటి కొర్రీలు పెట్టకుండా బోనస్ రూ. 500 చెల్లించాలని సూచించారు. అంతకుముందు మాదాపూర్ గ్రామానికి చెందిన భూమయ్యకు మంజూరైన రూ. 2 లక్షల విలువైన ఎల్వోసీని అతడి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, మాజీ ఎంపీపీ తోట నారాయణ, ఆర్బీఎస్ మాజీ అధ్యక్షుడు చీటి వెంకట్రావు, సహకార సంఘాల అధ్యక్షులు సింగిరెడ్డి నర్సారెడ్డి, బండి భూమయ్య, గడ్డం ఆదిరెడ్డి, జగన్మోహన్‌రావు, ఎంపీడీవో రామకృష్ణ, ఏవో నాగమణి, ఐకేపీ ఏపీఎం శంకర్, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు స్మార్ట్ టీవీ బహూకరణ

సారంగాపూర్, అక్టోబర్ 22: బీర్‌పూర్ మండలం తాళ్లధర్మరం ప్రాథమికోన్నత పాఠశాలకు ఉపాధ్యాయుడు గొల్లపెల్లి గణేశ్ విజ్ఞప్తి మేరకు ధర్మపురికి చెందిన దాతలు రూ. 25 వేల విలువైన స్మార్ట్ టీవీని బహూకరించారు. మండల విద్యాధికారి నాగభూషణం, కాంప్లెక్స్ హెచ్ఎం భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం పాఠశాల హెచ్ఎంకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రజిత, పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు సంగ కుమారస్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

కథలాపూర్, అక్టోబర్ 22: కథలాపూర్ పీహెచ్‌సీని జిల్లా వైద్యాధికారి ఎండీ సమీయొద్దీన్ మంగళవారం తనిఖీ చేశారు. గర్భిణులు, చిన్నారులకు సక్రమంగా టీకాలు వేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట వైద్యాధికారులు సింధూజ, రజిత, సూపర్‌వైజర్ శ్రీధర్, చిన్నరాజం, విజయ్ తదితరులున్నారు.

మేడిపల్లి, అక్టోబర్ 22: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో సమీయొద్దీన్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, ఆరోగ్య సిబ్బందితో మాట్లాడారు. దవాఖానలో అందుబాటులో ఉండి, రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మిట్టపల్లి రమ, సీహెచ్‌వోలు అండ్రేవ్స్, దీవన, పీహెచ్ఎన్‌లు భారత, లక్ష్మి, సూపర్‌వైజర్లు పుష్ప, శోభ, పోచమ్మ, రమేశ్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి: పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో సమీయొద్దీన్

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల(కొడిమ్యాల), అక్టోబర్ 22: ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. మల్యాల మండలం రామన్నపేట, ముత్యంపేట, మల్యాల మార్కెట్ యార్డు, తాటిపల్లి, బల్వంతాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు ధాన్యం దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మనీందర్, మండల వ్యవసాయాధికారి చంద్రదీపక్, ఎంపీడీవో స్వాతి, ఏఎంసీ చైర్‌పర్సన్ బత్తిని మల్లేశ్వరి, వైస్ చైర్మన్ గడ్డం జీవన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రవళి, కాంగ్రెస్ అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి, మాజీ జడ్పీటీసీ దారం ఆదిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామలింగారెడ్డి, డైరెక్టర్లు పాపిరెడ్డి, రాజమల్లు, మల్యాల మార్కెట్ కమిటీ కార్యదర్శి వరలక్ష్మి, నాయకులు ముత్యం శంకర్, నక్క అనిల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లధర్మారం శివారులో నేలవాలిన వరిని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి, ఆర్ఐ, రైతులు

దెబ్బతిన్న పంటల పరిశీలన

సారంగాపూర్, అక్టోబర్ 22: బీర్‌పూర్ మండలం తాళ్లధర్మారం, రేకులపల్లి గ్రామాల్లో సోమవారం సాయంత్రం కురిసిన వర్షానికి దెబ్బతిన్న పంటలను మంగళవారం జిల్లా వ్యవసాయాధికారి రాంచందర్ పరిశీలించారు. 100 నుంచి 160 ఎకరాల్లో వరి, 60 నుంచి 80 ఎకరాల్లో పత్తి పంటకు నష్టం జరిగినట్లు అంచనా వేశారు. పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. మాజీ సర్పంచ్ నల్ల మైపాల్ రెడ్డి, ఏఈవో వినోద్, ఆర్ఐ శ్రీనివాస్, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మేడిపల్లి, అక్టోబర్ 22: మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన జంగిలి లచ్చన్న, దమ్మన్నపేటకు చెందిన బండ్ల గంగారాం, భీమారం మండలం కమ్మరిపేటకు చెందిన పిట్టల రాజం, హన్మంతు, కథలాపూర్ మండలం దుంపేటకు చెందిన తీగల లచ్చన్న ఇటీవల మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబసభ్యులను మంగళవారం జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, నాయకులు పరామర్శించారు. అలాగే, భీమారం మండలం కమ్మరిపేటకు చెందిన మల్లయ్య గౌడ్ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకోగా వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, మాజీ సర్పంచ్ కాచర్ల సురేశ్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు, నాయకులు ముక్కెర గంగాధర్, కొండ కిషన్‌గౌడ్, ఉదగిరి ఆదిరెడ్డి, బుడుత శ్రీనివాస్, మొనుగూరి నారాయణ తదితరులున్నారు.

బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమాలపై అవగాహన

జగిత్యాల రూరల్, అక్టోబర్ 22: వెల్దుర్తి, భవాజీపేట అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లావణ్య ఆధ్వర్యంలో బేటీ బచావో-బేటీ పడావో, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, సఖీ 181, సైబర్ క్రైమ్స్, టోల్‌ఫ్రీ నంబర్ 1093, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్టులు గౌతమి, హిమశ్రీ, చైల్డ్‌లైన్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, ప్రధానోపాధ్యాయుడు రవీందర్, రజిత, సరస్వతి, జ్యోష్న, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

జగిత్యాల, అక్టోబర్ 22: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ర్యాలీగా కలెక్టరేట్‌కు వెళ్లగా పోలీసులు అడ్డుకోవడంతో గేటు ఎదుట ఆందోళన చేపట్టారు. బైఠాయించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయకపోవడం సరికాదన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్, ఉపాధ్యక్షుడు బచ్చల రమేశ్, జిల్లా సహాయ కార్యదర్శి మచ్చ నితీన్, సహాయ కార్యదర్శి మంద రాకేశ్, నాయకులు రాజేశ్, పొన్నం వేణు, అంకటి ప్రణయ్, నరేశ్, అరవింద్, సోహైల్, ఆసిఫ్, నాగలక్ష్మి, సౌమ్య, శిరీష, ఫర్హాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

మేడిపల్లి: రైతులతో ధాన్యం కొనుగోళ్ల గురించి మాట్లాడుతున్న కలెక్టర్ సత్య ప్రసాద్

రహదారి నిర్మాణ పనుల పరిశీలన

జగిత్యాల, అక్టోబర్ 22: ఆర్మూర్ నుంచి మంచిర్యాల వరకు చేపడుతున్న నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులను మంగళవారం మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ వద్ద కలెక్టర్ బీ సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ శాఖల వారీగా పనులను త్వరగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

మేడిపల్లి, అక్టోబర్ 22: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు పూర్తి స్థాయిలో వసతులు కల్పించాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులు, సిబ్బందికి సూచించారు. మేడిపల్లి మండలం కాచారం, భీమారం మండలం దేశాయిపేట, గోవిందారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. కేంద్రాల్లో పోసిన వరి ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించి, రైతులతో మాట్లాడారు. కేంద్రాల్లో తాగు నీరు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనింగ్ యంత్రాలు, గన్నీ సంచులు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం తేమ శాతం వచ్చిన వెంటనే తూకం వేయాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు మదన్‌మోహన్, చరణ్‌దాస్, జితేందర్, జితేందర్‌రెడ్డి, వసంత, రవికిరణ్, పద్మావతి, నీరజ, గట్ల అశోక్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం వైద్య సేవలందించాలి

జగిత్యాల అర్బన్, అక్టోబర్ 22: ప్రైవేట్ దవాఖానల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైద్యసేవలందించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. దవాఖాన రిజిస్ట్రేషన్ సమయంలో సమర్పించిన డాక్యుమెంట్లు, సౌకర్యాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దవాఖానలకు ఇచ్చిన అనుమతులకు లోబడి వైద్యసేవలందించాలని, ఇష్టానుసారం వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మలేరియా అధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

మాజీ మంత్రి పరామర్శ

గొల్లపల్లి, అక్టోబర్ 22: మల్లన్నపేటకు చెందిన గర్వందుల శశిధర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతుండగా, మంగళవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రమణారావు ఉన్నారు.

మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం

మల్లాపూర్, అక్టోబర్ 22: మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం సంఘం చైర్మన్ వేంపేట నర్సారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వనతడపుల పుష్పలత, వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణరెడ్డి, సహకార సంఘం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోను ఆశ్రయించిన వృద్ధురాలు

జగిత్యాల, అక్టోబర్ 22: జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన బోదనపు లక్ష్మీరాజును కొడుకులు గంగారాం, నర్సయ్య పట్టించుకోవడం లేదని సీనియర్ సిటిజన్స్‌అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ సాయంతో జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు వృద్ధురాలి కొడుకులపై కేసు నమోదు చేసినట్లు ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి తఫజుల్ హుస్సేన్ తెలిపారు. ఇక్కడ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు వెల్ముల ప్రకాశ్ రావు, గౌరిశెట్టి విశ్వనాథం, నక్క ఇంద్రయ్య తదితరులున్నారు.

టీం లీడర్‌గా జగిత్యాల విద్యార్థి ఎంపిక

జగిత్యాల టౌన్, అక్టోబర్ 22: జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాల విద్యార్థి ఆకుల అనూష హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాల నేషనల్ అడ్వెంచర్ ట్రైనింగ్‌లో ఇన్స్ట్రుమెంటల్ టీం లీడర్‌గా ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్రానికి నేతృత్వం వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పడాల తిరుపతి తెలిపారు. దేశంలోని ఐదు విశ్వ విద్యాలయాల నుంచి వచ్చిన 60 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు అనూష ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు.

బీట్‌లో దినుసుల కొనుగోలు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 22: జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం మక్కలు క్వింటాలుకు కనిష్ఠ ధర రూ. 1850, గరిష్ఠ ధర రూ. 2415 చొప్పున పలికినట్లు మార్కెట్ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. అలాగే, ఎంటీయూ 1010 రకం వరి ధాన్యానికి రూ. 1868-1920 పలికినట్లు వివరించారు.

ఎంఈవో బాధ్యతల స్వీకరణ

పెగడపల్లి, అక్టోబర్ 22: పెగడపల్లి ఎంఈవోగా సులోచ నాదేవి మంగళవారం స్థానిక విద్యావనరుల కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. ఎంఈవోకు ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

మెట్‌పల్లి రూరల్/గొల్లపల్లి, అక్టోబర్ 22: మెట్‌పల్లి మండలం విట్టంపేట, ఆరపేట, గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామాల్లో మంగళవారం పశువులకు పశువైద్యాధికారులు ఎస్ఎల్ మనోహర్, రవీందర్, మనీషాపటేల్ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమాల్లో పశువైద్య సిబ్బంది రమ, రమణయ్య, ఖాజా, చిరంజన్, మోహన్, దిలీప్, పాడి రైతులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

మల్యాల(కొడిమ్యాల), అక్టోబర్ 22: మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామంలో శ్రీ దుర్గా సేవా సమితి కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొక్కెర మల్లేశ్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా బాషనవేణి విష్ణు, కార్యదర్శిగా పోరెడ్డి రంజిత్, కోశాధికారిగా గుర్రం సురేశ్, కార్యవర్గ సభ్యులుగా రాజు, సురేశ్, మారుతి, సత్యం, తిరుపతి, సలహాదారులుగా రాజు, రవి, గంగారెడ్డి, మహేందర్ ఎన్నికయ్యారు.

మల్యాల(కొడిమ్యాల), అక్టోబర్ 22: మల్యాలలో తెలంగాణ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ మండల కార్యవర్గాన్ని మంగళవారం జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్ అధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోరెపు మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా ముప్పారపు పోచయ్య, ఉపాధ్యక్షుడిగా గసిగంటి శ్రీను, కోశాధికారిగా బోనాల మల్లేశం, ప్రచార కార్యదర్శిగా మల్యాల మహేశ్, గౌరవాధ్యక్షుడిగా మ్యాక దేవయ్య ఎన్నికయ్యారు.

రైతులకు అవగాహన

కొడిమ్యాల, అక్టోబర్ 22: పూడూర్ రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు వరి ధాన్యం, పత్తి తీసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పర్లపల్లి జ్యోతి, ఏఈవోలు గ్రీష్మ, మంజుల, ప్రశాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

జగిత్యాల, అక్టోబర్ 22: కోరుట్ల పట్టణంలో నవంబర్ 10న సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టే జిల్లా మహాసభలకు ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు పుప్పాల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎంఏ ధరి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కన్వీనర్ గుగులోతు తిరుపతి నాయక్, నాయకులు గర్వందుల రమేశ్, వెంకటచారి, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు

పెగడపల్లి, అక్టోబర్ 22: నామాపూర్, బతికపల్లి, అయితుపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో సన్నరకం వరి ధాన్యం కొనుగోలు చేస్తామని ఏపీఎం సమత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సమీప గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

కోరుట్ల, అక్టోబర్ 22: తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఓయూ నేత దాసర్ల శ్రీశైలం ఆధ్వర్యంలో హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్‌కు చేపట్టిన పాదయాత్ర మంగళవారం కోరుట్లకు చేరుకోగా భాస్కర్ మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం దాసర్ల శ్రీశైలం పాదయాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, శివన్న, రవి, బాలచందర్, నరేశ్, శ్రీనివాసులు, మారుతి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధి పనులకు భూమిపూజ

కోరుట్ల/కోరుట్ల రూరల్, అక్టోబర్ 22: కోరుట్ల మండలం అయిలాపూర్, సంగెం, కల్లూరు, యూసుఫ్‌నగర్ గ్రామాల్లో టీటీడీ నిధులతో చేపట్టనున్న ఆలయాల అభివృద్ధి పనులకు మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిధుల మంజూరుకు కృషి చేసిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, టీపీసీసీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, దేవాదాయ శాఖ మంత్రి, టీటీడీ అధికారులకు అంజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేశ్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పోతుగంటి వెంకగౌడ్, జక్కుల రాజం, ప్యాక్స్ చైర్మన్ సాయి రెడ్డి, నాయకులు పోతుగంటి శంకర్ గౌడ్, మోహన్ రెడ్డి, తుక్కారాం, రసూల్, రమేశ్, లక్ష్మణ్, లింబాద్రి, సురేష్ గౌడ్, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల నిర్వాహకులు

కోరుట్ల, అక్టోబర్ 22: పట్టణంలోని కేరళ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థి అబ్దుల్ ముజీల్ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. కాగా, ముజీల్‌ను పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ అబ్దుల్ బారీ, ప్రిన్సిపాల్ సెలినా బారీ, ఉపాధ్యాయులు అభినందించారు.

రోడ్డుపై గుంతలను పూడ్చిన యువకులు

కథలాపూర్, అక్టోబర్ 22: కథలాపూర్ మండలం కలికోట గ్రామం నుంచి గిరిజన తండా వరకు రోడ్డుపై పడిన గుంతలను మంగళవారం యువకులు దరావత్ రవీందర్, జలందర్ పూడ్చారు. గుంతల్లో మొరం పోసి చదును చేశారు.

బాలుడి చికిత్స కోసం ఆర్థిక సాయం

కథలాపూర్, అక్టోబర్ 22: దుబాయ్‌లో ఉంటున్న కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామస్తులు ఓ బాలుడికి చికిత్స కోసం రూ. 15 వేలు మంగళవారం అందించారు. మల్యాల మండల కేంద్రానికి చెందిన హుస్సేన్-రుబీనా దంపతుల 10 నెలల కుమారుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న బొమ్మెన దుబాయ్ సంఘం సభ్యులు రూ. 15 వేలు పంపించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల, అక్టోబర్ 22: జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన మారు గంగారెడ్డి మంగళవారం ఉదయం హత్యకు గురయ్యాడు. కాగా, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఎస్పీ అశోక్ కుమార్‌కు ఫోన్ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. హత్యలో ప్రమేయం ఉన్న ఏ ఒక్కరిని వదలవద్దని ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. అలాగే, మారు గంగారెడ్డి హత్య విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఇంటితో పాటు క్యాంపు ఆఫీస్ వద్ద, పాత బస్టాండ్‌లోని దవాఖాన వద్ద ఎస్పీ, డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కాగా, జాబితాపూర్‌లో మారు గంగారెడ్డిని హత్య చేసిన నిందితులను త్వరగా పట్టుకుంటామని జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ తెలిపారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

జగిత్యాల టౌన్, అక్టోబర్ 22: ఉద్యోగ, ఉపాధ్యాయుల డీఏ, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని తపస్ రాష్ట్ర సహాధ్యక్షుడు నరేందర్‌రావు, జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల పట్టణంతోపాటు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాజేంద్రప్రసాద్, మైపాల్‌రెడ్డి, శ్రీధర్, రామకృష్ణ, సురేందర్, సాయిని శ్రీనివాస్, కొలుముల శ్రీనివాస్, గంగాధర్, దేవరకొండ శ్రీనివాస్, రమేశ్, రాజేందర్, రామకృష్ణ, రాజేశ్వరరావు, రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేడిపల్లి, అక్టోబర్ 22: డీఏ, పీఆర్సీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని టీపీయూఎస్ మండలాధ్యక్షుడు మల్హార్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేడిపల్లి మండలం కొండాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం భోజన విరామ సమయంలో డీఏ, పీఆర్సీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో టీపీయూఎస్ జనరల్ సెక్రటరీ మునీందర్, ఉపాధ్యాయులు రాజేందర్, వెంకటేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వెల్గటూర్